# అమ్మ కావాలి

-గుజ్జుల వెంకట కృష్ణారెడ్డి

**కొడుకు, కోడలు, మనవడు అమెరికా వెళ్లిపోవడంతో ఏకాకిగా మిగిలిపోయిన జానకమ్మ పార్కులో ఓ మూల చిన్న బల్లపై ముడుచుక్కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తోంది.**

**"పల్లి...గరం...పల్లి..." అన్న అరుపునకి ఈ లోకంలోకి వచ్చి కాస్త ఆకలిబాధను తీర్చుకుందామని కొంగుముడిలో దాచుకున్న పావలా బిళ్లతో వేరుసెనక్కాయలు కొనుక్కుంది. తన చుట్టూ జరుగుతున్న విషయాలను పట్టించుకునే స్థితిలో లేదు. కాసేపటికి ఆమె చేతిలోని వేరుసెనక్కాయల పొట్లం ఖాళీ అయింది. నిట్టూర్పుగా ఆ కాగితాన్ని విసరబోయి అమ్మ కావాలి అన్న ప్రకటన చూసి ఉదాసీనంగా చదివింది. రెండేళ్ల క్రితం జరిగిన ఓ సంఘటన గుర్తొచ్చింది.**

కాసేపు మౌనంగా ఉన్నాక, మరోసారి ప్రకటన చదివి ఓ నిర్ణయానికొచ్చింది. క్షీణిస్తున్న శక్తిని కూడగట్టుకొని, మెల్లిగా లేచి ప్రకటనలో పేర్కొన్న చిరునామాను ఒకటికి రెండు సార్లు చదివి, తనవైపు వస్తున్న ఓ పెద్దమనిషిని ఆ చిరునామా తాలూకు వివరాలడిగింది. ఆ చిరునామా అక్కడికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉందని చెప్పాడాయన. చావు బ్రతుకుల నడుమ వారధిగా నిలిచిన ఆశను ఆసరా చేసుకొని ప్రయాణం సాగించింది.

మధ్యమధ్యలో ఆ చిరునామా తాలూకు గుర్తులు కనుక్కుంటూ ఓ బోరింగు పంపు దగ్గర ఆగి కాస్త దాహం తీర్చుకొని ముందుకు సాగింది.

కాసేపటికి ఓ బంగళా ముందు ఆగి గేటు వద్ద కాపలా ఉన్న వాచ్‌మేన్‌ను పలకరించి తన చేతిలో నలిగిన ప్రకటన పత్రాన్ని అతనికందించింది. అది చదివి ఆమెను పరీక్షగా చూసి చిరునవ్వుతో గేటు తెరచి లోనికి దారి చూపాడు. అతనికి కృతజ్ఞతలు చెప్పి నీరసంగా ఆ ఇంటి గుమ్మం వైపు నడిచింది. తలుపులు తెరిచిన యువకుడు ఆమెను ఇంటిలోనికి సాదరంగా ఆహ్వానించాడు.

ఇంద్రభవనం లాంటి ఆ ఇంటిని తేరిపారా చూస్తూ ప్రకటన ఇచ్చిన కుర్రాడు ఇతడే కాబోలు అనుకుంది. ఎదుటివారి ముఖ కవళికలలో మెదిలే భావాలను గమనిస్తూ రెండు నిమిషాల పాటు ఇరువురు మౌనంగా ఉండిపోయారు.

చిన్నగా దగ్గి "అమ్మా" అని ఆప్యాయంగా పిలిచాడతను.

ఆ పిలుపునకు జానకమ్మ గుండె జల్లుమంది. కొడుకు గుర్తొచ్చి కన్నీటి సుడులు తిరిగాయి. పెదాలు వణికాయి. అలాగే దీనంగా చూస్తూ ఉండిపోయింది. జానకమ్మలోని నీరసాన్ని గమనించి భోంచేయమని కోరాడతను.

ఆకలిగా ఉన్నా! ఆత్మాభిమానం అడ్డొచ్చి "వద్దుబాబూ" ముభావంగా అంది.

"నీరసంగా కన్పిస్తున్నారు భోంచేయండమ్మా" అంటూ మరోసారి ప్రాధేయ పూర్వకంగా అడిగాడు. జానకమ్మ కాదనలేక పోయింది.

భోజనాలు ముగిశాక హాల్లోని సోఫాను చూపెడుతూ "కూర్చోండమ్మా" అని సంజ్ఞ చేశాడు.

అతడు చూపే ఆధరణకు ఆమెలోని మాతృత్వం పొంగిపోయింది.

"మీ గురించి చెబితే తెలుసుకోవాలనుందమ్మా"సౌమ్యంగా అడిగాడతను.

నిర్లిప్తంగా నవ్వి, జానకమ్మ తన గతాన్ని, మనోగతాన్ని చెప్పడం ప్రారంభించింది.

★★★

"మాదో మధ్యతరగతి కుటుంబం. నేను, నా భర్త, మా అబ్బాయి, నా చెల్లెలు దీప్తి కూడా మాతో పాటే ఉండేది. ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్ కంపెనీలో మా వారికి ఉద్యోగం. అక్కడే దీప్తిని రిసెప్షనిస్టుగా చేర్చారు మా వారు. సాఫీగా సాగిపోతున్న మా సంసారంలో ఓ రోజు ఊహించని సంఘటన జరిగింది. నా చెల్లి దీప్తి చిట్‌ఫండ్ కంపెనీ ఓనర్‌తో షికార్లకెళ్తుందని ఆనోట ఈ నోట విన్న నా భర్త దాన్ని ఇంటికీడ్చుకొచ్చి చెడామడా చివాట్లు పెట్టారు.

ఆరోజు రాత్రి ఇంట్లో ఎవరూ భోంచేయలేదు. మర్నాడు ఉదయాన్నే లేచి చూసేసరికి దీప్తి కనిపించలేదు. పెరట్లో ఉన్న బావి దగ్గరకి పరిగెత్తాను. అక్కడ పడివున్న ఓ చీటీలో "అక్కా నా ఆత్మహత్యకు కారణం బావగారే" అని చదివి గాభరాగా ఇంట్లోకి పరిగెత్తాను. మా వారితో ఆ విషయాన్ని కంగారుగా చెప్పాను.

నిర్వెరపోయారాయన. "జానకీ... నాకే పాపం తెలియదు. ఇందులో ఏదో మోసం ఉంది. నన్ను నమ్ము" అంటూ నెత్తి నోరు బాదుకున్నారాయన.

ఆ క్షణం... ఏది నమ్మాలో, ఎవరిని నమ్మాలో నాకు తోచలేదు. ఈ విషయం తెలిసి పోలీసులు నా భర్తను అరెస్టు చేశారు. మర్నాడు మా వారు పని చేసే చిట్‌ఫండ్ కంపెనీ మూతపడింది. నా అన్నవాళ్ల ఓదార్పు మాకు కరువైంది. తలవనితలంపుగా డిపాజిటర్లంతా మా ఇంటిమీదకు వచ్చి గొడవ చేశారు. నాకేమీ పాలుపోలేదు. జైల్లో ఉన్న మా వారిని కలిశాను. ఆయన పరిస్థితి చూసి నాకు భయమేసింది. నన్ను చూడగానే ఆయన కళ్లల్లో ఆశ తొణికసలాడింది. ఊచలు గట్టిగా నొక్కి పట్టుకొని తన ఆవేదన వ్యక్తం చేశారు.

"నాకే పాపం తెలియదు జానకీ...! నాకెందుకో మా ఓనరు మీద అనుమానంగా ఉంది. డిపాజిటర్లను మోసం చేసి పరారయ్యాడు. బహుశ ఈ విషయం దీప్తికి తెలిసి ఎవరికైనా చెపుతుందేమో నన్న భయంతో అలా చేసి ఉండొచ్చు. ఎందుకైనా మంచిది. బాబును తీసుకొని నువ్వు హైదరాబాద్‌కు వెళ్లు. నాకేమైనా ఫర్వాలేదు. బాబు జాగ్రత్త. వాడ్ని ఇంజనీరుగా తీర్చిదిద్దే బాధ్యత నీది ..." అంటూ నా రెండు చేతులు గట్టిగా పట్టుకొని ఒట్టేయించుకున్నారు. మా వారిది చాలా జాలిగుండె. సమాజం పట్ల, నిస్సహాయుల పట్ల ఆదరణ చూపేవారు. చదువంటే ఆయనకు పంచప్రాణాలు. మా ఊళ్లో బాగా చదువుకొనే అబ్బాయిలను, అమ్మాయిలను ప్రోత్సహించేవారు. వారికి ఫీజులు కట్టి పుస్తకాలు కొని పెట్టేవారు. అనాథలంటే ఆయనకెందుకో వల్లమాలిన అభిమానం. తన వాళ్లందరున్నా తానొక అనాథగా బ్రతికానని "అనాథలకు ఈ లోకంలో తోడెవ్వరూ లేరు. శరణాలయాలే వారికి గతి" అని తరచూ అనే వారు.

వీధికొక్క కుటుంబం, ఒక్క అనాథను దత్తత తీసుకుంటే అసలీ దేశంలో అనాథలనే వారే ఉండరని ఆయన నమ్మకం. తన ఆఫీసులో ఓ గల్లాపెట్టె అనాథ శరణాలయాల సహాయార్థం పెట్టారు. ఏటేట అందులో పోగైన చందాలతో ఎంతో మంది అనాథలను ఆదుకున్నారు. కేవలం వాళ్లకు డబ్బిచ్చి తన పనయ్యిందని అనుకునేవారు కాదు. అప్పుడప్పుడు వాళ్లను ప్రేమగా పలకరించేవారు. తీరిక దొరికినపుడు వాళ్లను ఊరంతా తిప్పుకొచ్చేవారు. అంత దయాగుణం గల ఆయన ఇలాంటి పని చేశారంటే నా మనసు ఎలా నమ్మగలదు బాబూ?

మరునాడు ఉదయాన ఓ అపరిచిత వ్యక్తి మా ఇంటికొచ్చి పోలీసు లాకప్పులో ఉన్న నా భర్త చనిపోయారని చెప్పారు. ఆ క్షణం నోట మాట రాలేదు నాకు. విధి చేతిలో చిత్తుగా ఓడిన నేను, మా ఆయన ఆశయం గుర్తొచ్చి ధైర్యాన్ని కూడగట్టుకొని కొడుకుని వెంట పెట్టుకొని హైదరాబాద్ చేరుకున్నాను. ఆ మహానగరంలో దిక్కుతోచక తిరుగుతున్న నన్ను చూసి ఓ మహానుభావుడు జాలిపడి నేచురో పతి హాస్పిటల్‌లో ఆయాగా చేర్చాడు. అక్కడే మా బస.


స్త్రీలకు మసాజ్ చేయడంలో శిక్షణ పొందాను. అదే ఉద్యోగంగా మారిపోయింది. యోగాభ్యాసం నేర్చుకొని క్రమంగా అందులో నైపుణ్యం సంపాదించి ప్రైవేటుగా శిక్షణా శిబిరాలను నడుపుతూ కాలం గడిపాను. ఓ రోజు పేషెంటుగా చేరిన అనసూయమ్మగారితో పరిచయం ఏర్పడింది. పక్షవాతంతో బాధపడుతున్న ఆమెకు ప్రతీరోజు మసాజ్ చేస్తూ ఖాళీ సమయాల్లో ఇంటి పని చూసేదాన్ని. నా కొడుకు చదువుకయ్యే ఖర్చు, మా భోజనం, వసతి అన్నీ వాళ్ల పుణ్యమే. దేవుడి దయవల్ల మంచి ఆదరణ లభించిందని తృప్తి పడ్డాను. మా వారి ఆశయం నెరవేరాలంటే నాకు ఇంతకన్నా మంచి మార్గం తోచలేదు.


అనసూయమ్మ గారి భర్త పెద్ద వ్యాపార వేత్త. రాజకీయంగా మంచి పలుకుబడి ఉన్న వ్యక్తి. తరచుగా వాళ్లింట్లో విందులు, వినోదాలు జరిగేవి. వాళ్లమ్మాయి రమ్య, నా కొడుకు ప్రణవ్ పదేళ్ల ప్రాయం నుండి కలిసి పెరిగారు. ఇప్పుడు మా వాడికి 28 ఏళ్లు వచ్చాయి. సంక్రాంతి పండక్కి పుట్టాడు అని అంటుండగా ఆమె కళ్లు చెమ్మగిల్లాయి. అనసూయమ్మ గారి భర్త రామరాజు గారు నన్నో రోజు పిలిచారు. ఖరీదైన సోఫాలో కూర్చొని మీసాలు మెలివేసుకుంటూ నా వైపు తదేకంగా చూశారు. ముడిపడుతున్న ఆయన కనుబొమ్మలు వారి కోపాన్ని సూచించాయి. నా రాకను గమనించిన ఆయన కళ్లల్లో రక్తపు జీర మరింత ఎర్రబడ్డాయి. ఆ చూపు తీవ్ర

తను తట్టుకునే శక్తి లేక నాలో వణుకు మొదలయ్యింది'' కాసేపు మౌనంగా ఉండిపోయింది జానకమ్మ.

ఆమె మనోవ్యథను అంతదాక శ్రద్ధగా వింటున్న సతీష్ ఆ క్షణం అన్నాడు. "మీకిష్టం లేకపోతే ఇక చెప్పొద్దమ్మా...''

"అమ్మా...!'' అన్న సతీష్ పలకరింపులోని మాధుర్యానికి ఆమె గుండెలో కోటివీణలు మీటిన





## ఊరుకోవడంలేదు

బాలీవుడ్‌లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంటున్న కరీనాకపూర్ హృతిక్‌తో తనకి మంచి ఫ్రెండ్‌షిప్ ఉందంటోంది. హృతిక్‌ని ఎవరైనా విమర్శిస్తే అసలు ఊరుకోవడంలేదామె. 'మై ప్రేమ్‌కీ దీవానీ హూ' చిత్రంపై విమర్శ చేసేవారిని ఆమె అసహ్యించుకుంటోంది. ఆ సినిమా ఇద్దరినీ మంచి స్నేహితులుగా మార్చేసింది. మరో సంగతేంటంటే హృతిక్‌తో కలిసి మరిన్ని సినిమాల్లో నటించేందుకు ఉత్సాహం చూపుతోంది కరీనా. 'ఏ సీన్‌లో ఎలా నటించాలో మా ఇద్దరికీ బాగా తెలుసు. ఏ నటీనటుల కాంబినేషన్‌కైనా ఇది చాలా అవసరం' అంటూ లెక్చర్ ఇస్తోంది కరీనా. మళ్లీ వీరిద్దరి కలయిక కోసం ఎదురుచూస్తున్న నిర్మాత, దర్శకులకి ఈమె ఆకాంక్ష ఊపునిచ్చేదిగా ఉందంటున్నారు. ఏం జరుగుతుందో చూద్దాం.

స్పందన కలిగింది. క్షణకాలం ఏమరపాటుగా ఉండిపోయింది జానకమ్మ.

"నా వల్ల ఏదైనా తప్పు జరిగితే క్షమించండని" దీనంగా వేడుకున్నాను.

ఆయన అదో రకంగా నవ్వి "మసాజ్ చేయడంలో నీకు మంచి ప్రావీణ్యం ఉందని విన్నాను. నేను చేయించుకుందామని పిలిపించాను. చేస్తావా...?" వ్యంగ్యంగా అడిగేసరికి నా ఆత్మాభిమానం దెబ్బతింది.

"క్షమించండి బాబూ, మగాళ్లకి మసాజ్ చేయనని నిస్సంకోచంగా చెప్పాను"


"ఆ తర్వాతేం జరిగింది" కుతూహలంగా అడిగాడు సతీష్.

"రమ్యతో నా కొడుకు స్నేహం మితిమీరుతోందని హెచ్చరించారు. మీ వాడ్ని హద్దులో ఉంచుకో. కోట్లకు వారసురాలైన నా కూతురెక్కడ, మా ఎంగిలి మెతుకులపై పెరిగి పెద్దయిన నీ కొడుకెక్కడ...! బుద్ధిగా చదువుకుంటున్నాడని జాలిపడి సహాయం చేశాను. వాడు దురాశకు పోతే నీకు దుఃఖం తప్పదు" మరోసారి హెచ్చరించారాయన.

నా కొడుకు చేసిన తప్పును దిద్దుకునేలా చేస్తానని ప్రాధేయపడ్డాను. నాకు మిగిలిన ఒక్కగానొక్క నలుసుకి ఏ అపకారము తలపెడతాడోనని లోలోపల భయపడ్డాను. ఆ నిమిషం ఆయన నాకో చేదు నిజం చెప్పారు.

ఆమె వంక ప్రశ్నార్థకంగా చూశాడు సతీష్. ఏమీ పట్టనట్టు చెప్పుకుపోతోంది జానకమ్మ. 'నా చెల్లి దీప్తి జీవితం నాశనమవ్వడానికి, మా ఆయన జైలుకెళ్లడానికి తనే కారణమని మా వారు పనిచేసే చిట్‌ఫండ్ కంపెనీ మూత పడ్డానికి, జైల్లో ఉన్న నా భర్త మరణానికి కూడా తనే కారణమని వికటాట్టహాసం చేశారు.' ఆ దారుణం విన్నాక నా మెదడు మొద్దుబారి పోయింది. నిశ్చేష్టురాలినయ్యాను. నోరు పెగల్లేదు. చెవులు గట్టిగా మూసుకున్నా ఆయన చెప్పిన మాటలే ప్రతిధ్వనించాయి.

"ఇన్నాళ్లు మీరెవరో తెలిసి కూడా నా ఇంట్లోనే ఉండనిచ్చింది ఎందుకో తెలుసా...? నాకు సేఫ్టీగా ఉంటుందని కేసు గొడవలు హాయిగా మరచిపోవచ్చని, కానీ చూస్తూ చూస్తూ నీ కొడుకు నా కూతురికే ప్రేమ పాఠాలు వల్లిస్తుంటే సహించలేనం. మీరెంత? మీ బ్రతుకెంత? ఒళ్లు దగ్గరుంచుకొని మసలుకోండి. లేదా ఇన్ని చేసిన నాకు మిమ్మల్ని నామరూపాలు లేకుండా




చేయడం నాకు లెక్కా!" బెదిరించారు రామరాజు గారు.

"ఓ వైపు నాలో రక్తం మరుగుతూ ఉంటే అతన్ని ఉరిమి చూశాను. అశక్తురాలినైన నేను అతన్నేమి చేయలేనని తలచి పొంగుకొస్తున్న దుఃఖాన్ని దిగమింగుకొని మేముంటున్న గదివైపు పరుగెత్తాను" బావురుమంది జానకమ్మ.

ఆమె స్థితి గమనించి సతీష్‌కి జాలేసింది. కాసేపటికి అడిగాడు "ఆ దారుణాన్ని మీ అబ్బాయితో చెప్పలేదా అమ్మా..."

చెప్పాలనే పరుగున వెళ్లాను. కానీ వాడు ఆఖరి పరీక్షకు దీక్షగా చదువుకుంటున్నాడు. అందుకే చెప్పడానికి మనసొప్పలేదు. ఆ క్షణం పగ, ప్రతీకారంకన్నా వాడి భవిష్యత్తే నాకు ముఖ్యమనిపించింది. పరీక్షలు ముగిశాక రెండ్రోజులు గడిచాక, "రామరాజు గారు నిన్ను మందలించమన్నార్రా". అని చెప్పాను.

"విషయం అర్థం గాక వాడు బిక్కమొహం" వేశాడు.

"రమ్యతో నీవు చనువుగా ఉండడం ఆయనకిష్టం లేదు. మన హద్దుల్లో మనముంటే అందరికీ మంచిదని నచ్చచెప్పాను. వాడు నా మాటలకు నొచ్చుకున్నాడు.

"రమ్యను మనసారా ప్రేమిస్తున్నానమ్మా" దీనంగా చెప్పాడు. వాడి వేదనలోని అమాయకత్వాన్ని అర్థం చేసుకున్నా నేనేమీ చేయలేని స్థితి. మనం ప్రేమించేవాళ్లలో ఆత్మీయత ఉందో లేదో తెలుసుకోవడం చాలా ముఖ్యంరా. నా అభిప్రాయాన్ని వాడిపై రుద్దాను.

"రమ్యలో మనం కోరుకునే ఆత్మీయత లేదని ఎలా చెప్పగలవమ్మా" ఎదురు ప్రశ్నించాడు.

"డబ్బులో పుట్టి ఆ డబ్బులోనే పెరిగిన వాళ్లకి ఆత్మీయతల పట్ల అట్టే నమ్మకం ఉండదు బాబూ. వాళ్లు మనుషులకన్నా మనసు లేని డబ్బునే ఆత్మీయంగా చూసుకుంటారు. ఇది నా అనుభవం నేర్పిన పాఠంరా" అని చెప్పాను.

ఆ రాత్రి వాడు సరిగ్గా నిద్రపోలేదు. మర్నాడు ఉదయాన్నే లేచేసరికి వాడు కనిపించలేదు. కంగారుగా ఇల్లంతా కలియచూశాను. చివరికి ఆ ఇంటి ఆవరణలో ఉన్న మామిడి తోటలో రమ్యతో ఏదో మాట్లాడుతున్నాడు. "ఇంట్లో అర్జెంటు పనుంది. వస్తావా...!" మందలింపుగా అన్నాను. నా మాటను గౌరవించి వెంటనే వచ్చాడు.

ఆ దృశ్యం చూసినప్పటి నుంచి పిచ్చిపిచ్చి ఆలోచనలు నా మనసును తొలిచేశాయి. పరిస్థితి చేయి దాటకముందే నా కొడుకుని కాపాడుకోవాలని ఓ నిర్ణయానికి వచ్చాను. ఆ సాయంత్రానికే వాడ్ని బలవంతంగా మా ఊరు తీసుకెళ్లాను. అక్కడికి చేరుకున్నాక మా బంధువుల అమ్మాయితో గుట్టుచప్పుడు కాకుండా వాడికి పెళ్లి జరిపించాను.

కానీ కట్నం తీసుకోలేదు పిల్ల లక్షణంగా ఉందని సంబరపడ్డాను. గండం గడిచినందుకు సంతోషించాను. ఇంజనీరును చేయడంలో నే పడ్డ శ్రమకు వాడు అయిష్టంగానే ఆ పెళ్లికొప్పుకున్నానని అన్నాడు. ఏదైతేనేం అంతా మంచే జరిగిందనుకున్నాను. ప్రేమలో ప్రణవ్ ఓటమి చవిచూసినందుకు సతీష్‌కి కాస్తా బాధనిపించింది. కొన్నాళ్లు మేము అక్కడే ఉన్నాం. రమ్య పెళ్లి ఓ అమెరికా అబ్బాయితో జరిగిందని తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నాను. రామరాజు గారి బలవంతం మీదే ఆ పెళ్లి జరిగిందట. పెళ్లయిన మూడో రోజే భర్తతో కలిసి రమ్య అమెరికా వెళ్లిపోయిందని తెలిసి మరీ సంతోషించాను. మా సామాన్లు తెచ్చుకుందామని నేను, నా కొడుకు అనసూయమ్మగారింటికి వెళ్లాం. మమ్మల్ని చూసి ఆమె నొచ్చుకుంది. ఏంటి జానకమ్మా తీరా రమ్య పెళ్లికి లేకుండా ఎక్కడికి వెళ్లారు అని విసుక్కుంది. జరిగిన విషయాన్ని ఆమెతో టూకీగా చెప్పాను. నా కొడుకు పెళ్లి జరిగిందని తెలిసి ఆమె ఆశ్చర్యపోయింది. అప్పుడే మా వాడికి ఏదో ఇంటర్వ్యూ లెటర్ వచ్చింది. సర్టిఫికెట్స్ కోసం వాడు కాలేజీకి వెళ్లి ఇంటికి చాలా ప్రొద్దుపోయి రావడంతో మర్నాడు ఉదయాన ఫస్టు బస్సుకు వెళ్దామనుకున్నాం. అర్ధరాత్రి దాటాక మా గది తలుపులు ఎవరో దబదబమని బాదుతున్న శబ్దం వినపడి ఇద్దరం ఉలిక్కిపడి లేచాం. మెల్లిగా గడియ తీశాం. మసక వెలుతురులో రామరాజుగారిని పోల్చుకున్నాం.

"ఏంటి మళ్లీ వచ్చారు...?" గదమాయించారాయన.


"మా సామాన్లు తీసుకెళ్లడానికి" ముభావంగా చెప్పాను.

"నేననుకున్నది సాధించాను. ఎప్పుడూ నేననుకున్నదే సాధిస్తాను" గట్టిగా నవ్వుతూ, మా వైపు తుపాకీ గురిపెట్టారాయన. మేము గజగజ వణికిపోయాం...

"శత్రు శేషం, రుణ శేషం ఉంచుకోవడం మంచిది కాదని, నిన్నూ నీ కొడుకును పుణ్యలోకాలకు పంపిద్దామని వచ్చాను..." అని అంటుండగా ఆయన చేతిలోని తుపాకీ పేలింది. రెండు నిమిషాల తర్వాత కళ్లు తెరచిన మాకు రామరాజుగారు కుప్పకూలి పోవడం కనిపించింది. ఆ క్షణం ఏం జరిగిందో మాకు అర్థం కాక అయోమయంగా సామాన్లు తీసుకొని హడావిడిగా బస్టాండుకి చేరుకున్నాం. బస్సు బయలుదేరడానికి మరో గంట టైముందని తెలుసుకున్నాక ఆ గంట మాకో యుగంలా గడిచింది. మొత్తానికి మా ఊరికి క్షేమంగా చేరుకున్నాం. కాసేపటికి ఓ టెలిగ్రాం రావడంతో కంగారుపడ్డాం. అది మా వాడికి ఉద్యోగంలో జాయినవ్వమని వచ్చిందని తెలిసి మనస్సు కాస్త తేలికపడింది. వెంటనే అందరం బయలుదేరి బొంబాయి చేరుకున్నాం.

"రెండేళ్లు గడిచాక మనవడు పుట్టాడు. ఖర్చులు పెరిగాయి. చాలీచాలని జీతంతో బొంబాయిలో బ్రతకడమంటే కష్టమనిపించింది. మా అబ్బాయి ఉద్యోగం మారాడు. మళ్లీ హైదరాబాదు చేరుకున్నాం. ఓ రోజు అనసూయమ్మగారిని చూడాలనిపించి వాళ్లింటికి వెళ్లాను. నన్ను చూడగానే ఆమె భోరున విలపించింది. చనువుకొద్దీ ఓదార్చాను. "రెండేళ్ల నుండి రాయిలా బ్రతుకుతున్నాను జానకమ్మా. రమ్య కాపురం సరిగ్గా లేదు. అబ్బాయి మంచివాడు కాదట. చిత్రహింసలు పెడుతున్నాడట. ఏం చెప్పమంటావు జానకమ్మా నా పరిస్థితి. డబ్బున్న మాటే గానీ కష్టం చెప్పుకుందామంటే వినే మనిషి లేక జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను. నిన్ను చూసి ప్రాణం లేచి వచ్చింది. మా వారు కన్ను మూశాక నా అన్న తోడు కరువైంది. మీరొచ్చిన రోజు రాత్రే ఆయన గుండెపోటుతో మరణించారు. తెల్లవారే సరికి మీరూ కూడా కనిపించలేదు. ఘోరం జరిగిపోయింది జానకమ్మా" ఆమెలోని వ్యధను వెళ్లబోసుకుంది. ఆ రోజంతా ఆమెతోనే గడిపాను. బుద్ధిగా ఉద్యోగం చేసుకుంటున్నా నా కొడుక్కి వాడి స్నేహితుడొకడు ఓ రోజు మా ఇంటికి పెద్ద కారులో వచ్చాడు. అమెరికా గురించి మాకు చాలా గొప్పలు చెప్పాడు. మావాడిలో అమెరికా వెళ్లాలన్న కోరికను ప్రేరేపించాడు. డబ్బు సంపాదనకై అమెరికా వెళ్తే తప్పేంటని నా కోడలు ప్రోత్సహించింది. మూడు లక్షలు కడితే జాబ్ వీసా తెప్పిస్తానని చెప్పి వెళ్లిపోయాడతను. మావాడి మనసులో అమెరికా వెళ్లాలన్నా కోరిక నాటుకుంది. కొన్నాళ్లు డబ్బు కోసం తర్జనభర్జన పడ్డాడు. ఓ రోజు నేను మార్కెట్టులో కూరగాయలు కొంటుంటే మా వాడి కంపెనీ ఎం.డి.గారు నన్ను గుర్తు పట్టి "అమ్మా ఆపరేషన్ చేశాక మీకెలా ఉందన్నారు?" ఆయన అలా అడిగేసరికి అయోమయంగా చూశాను.

మళ్లీ ఆయనే అన్నారు. "మీకు బైపాస్‌సర్జరీ అంటే, మీ అబ్బాయికి లక్షన్నర లోను శాంక్షను చేశాను" ఆయనకేం బదులివ్వాలో నాకు తోచలేదు. కొంచెం తేరుకొని "ఆ బాగానే ఉన్నానండీ" అంటూ ఇంటి దారి పట్టిన నన్ను ఆశ్చర్యంగా చూశారాయన. రాత్రికి బాగా ప్రొద్దుపోయి వచ్చాడు. వాడు భోంచేశాక నా కోడలుతో చెబుతుంటే విన్నాను. "ఆఫీ




## బబుల్‌గమ్‌తో ఆరోగ్యం

పిల్లలతోపాటు పెద్దలు కూడా బబుల్‌గమ్ నమిలితే కొన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు చేకూరే అవకాశం ఉందని అంటున్నారు వైద్యులు.

★ ఆహారం తిన్న తరువాత జీర్ణాశయంలోని ఆసిడ్ రిఫ్లక్స్ కారణంగా మొదలయ్యే అసిడిటీని బబుల్‌గమ్ నమలడం ద్వారా నివారించవచ్చని లండన్ కింగ్స్ కాలేజీ పరిశోధనల ద్వారా నిరూపించారు.

★ పళ్ల మధ్య సందులు ఏర్పడకుండా నోట్లోని ఆసిడ్ లెవెల్స్‌ను తగ్గించడం కోసం చక్కెర లేని చూయింగ్‌గమ్ నమలాలి.

★ రాత్రిళ్లు మేలుకోవలసి వస్తే చూయింగ్‌గమ్ నములుతూ సమయం గడపాలి. ఇలా చేస్తే నిద్రలేమి కారణంగా అలసటకు గురయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. కాబట్టి రాత్రివేళ ప్రయాణాలప్పుడు, రాత్రి వేళ వాహనాలు నడిపేటప్పుడు చూయింగ్‌గమ్ నమిలే అలవాటు అలవరచుకోవాలి.

★ నోరు పొడిబారి నోటి నుండి దుర్వాసన వెలువడకుండా ఉండాలంటే చూయింగ్‌గమ్ నమలాలి. చూయింగ్‌గమ్ నమలడం వలన నోట్లో లాలాజలం ఊరి నోటి దుర్వాసనకు కారణమయ్యే బాక్టీరియా నశిస్తుంది. అలాగే బబుల్‌గమ్ నమలడం వలన పళ్ల మధ్య ఇరుక్కునే వ్యర్థ పదార్థాలు తొలగి నోరు తాజాగా తయారవుతుంది.

పిల్లలు బబుల్‌గమ్ మింగేస్తే పేగులకు చుట్టుకుని ప్రాణహాని సంభవిస్తుందని చాలా మంది అనుకుంటారు. జీర్ణాశయంలోకి చేరిన చూయింగ్‌గమ్ మలవిసర్జనతో బైటకు వచ్చేస్తుంది. పిల్లలతోపాటు పెద్దలు కూడా నిరభ్యంతరంగా బబుల్‌గమ్‌ని నమలవచ్చు.

–కవిత

## పెళ్లి

"ఇంత డబ్బుండి పూలమ్మేవాడిని చేసుకున్నావెందుకు?" అడిగింది సునీత స్నేహితురాల్ని.

"నన్ను పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాడని" చెప్పింది వినీత.

## పతి భక్తి

"రోజూ ఈ టైములో ఇంటికెళ్లిపోతున్నావ్. ఎందుకని?" అడిగాడు మేనేజర్ అప్పారావుని.

"పతి భక్తి సీరియల్ అయిపోయేసరికి మా ఆవిడకు వంట చేసి వడ్డించాలి సార్. అందుకే ఇంటికెళ్లాలి" కంగారుగా చెప్పాడు.

## దొంగ

"నీ చైను, పర్సు కొట్టేసింది అమ్మాయా?" ఆశ్చర్యంగా అడిగాడు రాము, సోమూని.

"అదేదో టీవీ ప్రోగ్రాం, డబ్బులిస్తామంటే నమ్మి దాని చేతికిచ్చా. కానీ అది దొంగని నాకేం తెల్సు?" ఏడుపు ముఖం పెట్టాడు సోము.


-కె.చంద్రకళ (చెన్నై)

## సిగ్గు

"ఏమండీ! అరవై ఏళ్ళు దాటినవారికి పరుగు పందెం పెడితే తొంభై ఐదేళ్ళున్న రామయ్యగారికి మొదటి బహుమతి వచ్చిందట. అరవై రెండేళ్ళ వయస్సున్న మీకు బహుమతి రాలేదంటే సిగ్గుగా లేదూ?" అంది భార్య.

"నాకెందుకే సిగ్గు. నాకూ తొంభై ఐదేళ్లొస్తే అప్పుడొస్తా ఫస్టు" చెప్పాడు భర్త.

-కె.గురునాథపిళ్లై (మదనపల్లె)




సులో తీసుకున్న లోను లక్షన్నర కార్తీక్ చేతికిచ్చాను. ఆ మిగతా డబ్బు తరువాత ఇస్తానని చెప్పాను"

"అతనేమన్నాడు..." ఆత్రంగా అడిగింది నా కోడలు.

"బాలెన్స్ డబ్బులు కట్టేదాక కుదరన్నాడు వాడు చేసే బాడీ షాపింగ్ బిజినెస్‌లో సెంటిమెంట్లుకు తావు లేదని నిర్మొహమాటంగా చెప్పాడు. ఇప్పుడేం చేయాలో నాకు తోచడం లేదు" దిగాలుగా అన్నాడు.

"మీరేమనుకోనంటే నేనోమాట చెబుతాను..." అంది నా కోడలు.

దినపత్రికలో తను చూసిన 'అమ్మ కావాలి' ప్రకటన గురించి చెప్పింది. మా వాడు మండిపడ్డాడు. "ఏంటే నీ ఉద్దేశ్యం. నీ కంటికి నేనెలా కనిపిస్తున్నాను" అంటూ అరిచాడు.

ఆ సంభాషణ విని నా హృదయం ద్రవించింది. తెల్లవారుతూనే మా వాడ్ని అడిగాను "ఏరా నీ అమెరికా ప్రయాణం ఎంతవరకొచ్చింది...?"

"కాస్త డబ్బుకి ఇబ్బందిగా ఉందమ్మా" ఇబ్బంది పడుతూనే అన్నాడు.

"నా గుండె కోయించడానికి మీ ఎం.డి.గారిని మూడు లక్షలు లోనుగా అడక్కపోయావా..." అన్న మాటలకు వాడి ముఖం కందిపోయింది.

"అది కాదమ్మా...!" ఏదో సర్దిచెప్పబోయాడు. నా కోడలి ముఖం కూడా పాలిపోయింది.

"పేపరు ప్రకటన గురించి ప్రస్తావించినందుకు నన్ను క్షమించండత్తయ్యా" ప్రాధేయపడింది.

సూర్యోదయానికి ముందే లేచి వీధిలో నిలబడి ఆకాశానికేసి చూస్తుండిపోయాను. కారు హారన్ మోతకు ఈ లోకంలోకొచ్చాను.

కారు దిగిన కార్తీక్ నన్ను చూసి "ఆంటీ, ఇలా మంచులో నిలుచున్నారేంటి...?" ప్రశ్నార్థకంగా అడిగాడు.

అంతలో నా మనవడు, కొడుకు, కోడలు కంగారుగా వాకిట్లోకొచ్చారు. నన్ను చూసి హమ్మయ్య అనుకున్నారు. మొండిఘటాన్ని అంత సులువుగా జీవితం చాలిస్తానా...! అన్నట్టుగా వాళ్లకేసి చూశాను.

"ఏంటి రా ఇదంతా...?" అన్నాడు కార్తీక్.

"అమ్మ ఓల్డేజ్ హోమ్‌లో చేరాలని బెట్టు చేస్తుంటే ఈ మధ్య దినపత్రికలో వచ్చిన 'అమ్మ కావాలి' ప్రకటన గురించి మేం చర్చించుకున్నాం, దాంతో అమ్మ కొంచెం అప్‌సెట్ అయింది" సర్దిచెప్పాడు.

"ఎస్...! అది సతీష్ ఇచ్చిన ప్రకటన. వాడు నా క్లోజ్ ఫ్రెండ్. చాలా మంచివాడు. హీ ఈజ్ ఏ సెంటిమెంటల్ ఫెలో... అమ్మంటే వాడికి ప్రాణం. వాడు అనాథగా పెరిగాడు నా అన్నవాళ్లు ఎవ్వరూ లేరు. అభాగ్యురాలైన ఓ తల్లికి నీడను కల్పించాలని ఎప్పుడూ తాపత్రయ పడుతుంటాడు. నైస్ గై..." సతీష్ మంచితనం గురించి చెప్పాడు కార్తీక్.

కాసేపటికి గొంతు సవరించుకుంటూ నా కొడుకన్నాడు. "కార్తీక్ మేం అమెరికా వెళ్లాక అమ్మ ఒక్కతే ఎలా ఉంటుందో అన్న బెంగపట్టుకుంది. నీ ఫ్రెండ్ సతీష్ వాళ్ల ఇంట్లో అయితే సుఖంగా ఉంటుందనుకున్నాం. అమ్మ మమ్మల్ని అపార్థం చేసుకుంది" ఆ మాటలు విని నాకనిపించింది కాలానుగుణంగా నా కొడుకెంత మారిపోయాడోనని.

కార్తీక్ అన్నాడు "ఎంతోమంది తల్లిదండ్రుల్ని నిర్లక్ష్యం చేస్తున్న ఈ రోజుల్లో నా ఫ్రెండ్ సతీష్ లాంటి వాళ్లు 'అమ్మ కావాలి' అంటూ ప్రకటనలివ్వడం పెద్ద విశేషం. సత్తువుడిగిన తల్లిని సత్తు రూపాయిలా చూసే మేధావులున్న ఈ లోకంలో, డబ్బుండి మాతృప్రేమకై తపించే వారు చాలా అరుదు. సతీష్ అనాథగా పెరిగాడు. ప్రేమకు వాడు నోచుకోలేదు. సదుద్దేశంతో వాడా ప్రకటననిచ్చాడు. ముందు వెనుక ఎవ్వరూ లేని వాళ్లైతే బాగుంటుందని అనుకుంటున్నాడు. ఎవ్వరైనా ఉన్నా వాడికి ఫర్వాలేదు. మీ అమ్మగారు ఇష్టపడితే వాడ్ని కొడుకులా దత్తత చేసుకోవచ్చు లేదా ఇష్టపడేవాళ్లను వాడు తల్లిగా దత్తత చేసుకోడానికి సిద్ధమే. సతీష్ చాలా మందికి సహాయం చేశాడు. అన్నట్టు చెప్పడం మరిచాను. నీ విషయం వాడికి చెప్పాను. బాలెన్స్ డబ్బులు వాడు అరేంజ్ చేస్తానన్నాడు. అది చెబుదామనే ఇంత అర్జెంటుగా మీ ఇంటికొచ్చాను. రేపు ఉదయం ఏడున్నరకల్లా నా ఆఫీసుకు వచ్చేయ్. చాలా పేపర్లపైన నువ్వు సంతకాలు చేయాలి. ఎల్లుండే మీ ప్రయాణం..." అని హడావిడిగా వెళ్లిపోయాడు.

జీవితంలో ఎన్నో ఆటుపోటులను చవిచూసిన నేను ఒకమారు నిర్లిప్తంగా నవ్వుకున్నాను. రెండో రోజు తర్వాత నా అనుకున్న వాళ్లంతా అమెరికా వెళ్లిపోయారు. కన్నకొడుకుకే భారమనుకున్నప్పుడూ మరొకరికి భారం కాకూడదని ఎవరికి చెప్పకుండా ఎయిర్‌పోర్టు నుండి గమ్యం తెలియని ప్రయాణం సాగించాను. ఒంటరి జీవితం గడపాలంటే బ్రతుకు దుర్భరమనిపించింది. ఈ రోజు పార్కులో కూర్చొని సమస్యలన్నిటికి చావే పరిష్కారమని ఆలోచిస్తుంటే మళ్లీ 'అమ్మ కావాలి' ప్రకటన కనిపించింది. ఇలా వచ్చాను బాబూ..." అంటూ నిట్టూర్చింది జానకమ్మ.

హృదయ విదారకమైన ఆమె గతాన్ని తెలుసుకున్న సతీష్, ఆ క్షణం ఆమె పాదాలపై వాలి "నన్ను

క్షమించండమ్మా'' దీనంగా వేడుకున్నాడు.

కంగారుగా అతన్ని పైకి లేపి "ఏమైంది బాబూ...?'' అంది జానకమ్మ ఆ పేపరు ప్రకటన ఇచ్చిన కార్తీక్ ఫ్రెండ్ సతీష్‌ని తానేనంటూ, తనేదో క్షమించరాని నేరం చేసినట్టు తలదించుకున్నాడు సతీష్.

"మీ అమ్మా నాన్నలు ఎలా ఉంటారో నీకు గుర్తుందా బాబూ'' ఓదార్పుగా అంది.

"నాకు ఊహ తెలిసినప్పటి నుంచి నేను పూజించే వ్యక్తి ఒకరున్నారంటూ'' జానకమ్మను పూజగదివైపు నడిపించాడు.

గోడకు వేళాడుతున్న నిలువెత్తు చిత్రపటాన్ని చూసి నిర్ఘాంతపోయింది జానకమ్మ.

"ఏమయ్యిందమ్మా...'' కంగారుగా అడిగాడు సతీష్.

"ఈయన మీ...నాన్నగారా...'' సతీష్ వంక ఆశ్చర్యంగా చూసిందామె.

"అనాథ శరణాలయంలో నేను పెరుగుతుండగా ఓరోజు ఈ మహానుభావుడొచ్చి, ఓ కుర్రాన్ని దత్తత చేసుకుంటానని అడిగాడు. మా 'వార్డెన్ దమయంతిగారు దగ్గర్లో ఉన్న కొంతమంది కుర్రాళ్లను చూపెట్టి వీరిలో మీకు ఎవరు కావాలో చెప్పమన్నారు. ఈ మహానుభావుడు నన్ను చూపెట్టి ఈ కుర్రాడు కావాలన్నాడు. అది విని పట్టరాని సంతోషంతో పరుగున లోనికెళ్లి మా పెట్టె సర్దుకొని ఐదు నిమిషాల్లో తిరిగి వచ్చాను. నా తొందర చూసి ఆయనన్నారు "నువ్విక్కడే ఉంటావు. నీ చదువు కయ్యే ఖర్చు నే భరిస్తాను. నీ పుట్టిన రోజు ఎప్పుడో చెబితే ఆ రోజంతా నీతోనే గడుపుతానన్నారు.

ఆయన మాటలు విని నా మనసు నిరాశపడినా ప్రతి పుట్టినరోజు పండక్కి ఆయన వచ్చి ఆ రోజంతా నాతో సరదాగా గడపడం నాలో కొత్త ఉత్సాహాన్ని కల్గించింది. అలా నాలుగు సంవత్సరాలు గడిచాయి. ఐదో సంవత్సరం నుండి వారు రావడం మానేశారు.

ఏం జరిగిందో నాకు తెలియలేదు. చాలా రోజులు బాధపడ్డాను. వారి ఫోటోను నా పుస్తకంలో భద్రంగా దాచుకున్నాను. ఆ మహానుభావుడు నా పేర వేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్‌తో నా చదువు పూర్తయింది. దినదినాభివృద్ధి చెంది ఆర్థికంగా సంఘంలో ఓ స్థానం సంపాదించాను. ఇదంతా ఈ మహానుభావుని చలువే. ఆ రోజు నన్ను వారు దత్తత చేసుకోకపోతే ఏమై ఉండే వాడినో...? అందుకే, వారి నిలువెత్తు చిత్రపటాన్ని ఈ పూజగదిలో ఉంచాను. ఆయన పెద్ద మనసుకు నిత్యం పాదాభివందనం చేసుకుంటాను'' గతాన్ని వివరించాడు సతీష్.

ఈ విషయం తెలుసుకున్న జానకమ్మ మనసు గాలిలో తేలిపోయింది. ఏదో తెలియని సంతోషంలో ఆమె మనసు ఉక్కిరిబిక్కిరయ్యింది. కొడుకు కాని కొడుకు తన భర్తను నిత్యం పూజిస్తున్నాడని తెలిసి అవధులు దాటిందామె ఆనందం.

అప్పుడు ఫోన్ మ్రోగింది. రిసీవర్ అందుకున్న సతీష్ అవతలి వ్యక్తి మాటలు వింటూ ఊ కొడ్తున్నాడు. కాసేపటికి అవతలి వ్యక్తితో ఓ గంటాగి మళ్లీ ఫోను చేయమన్నాడు. రిసీవర్ కింద పెట్టి ఆలోచనలో పడ్డాడు సతీష్.

"ఫోను ఎక్కడ్నించి బాబూ...?'' జానకమ్మ మాటల్లో ఆతృత ధ్వనించింది.

సంకోచిస్తూనే చెప్పాడు సతీష్. "అమెరికా నుండి ప్రణవ్ చేశాడు. మీరెక్కడున్నది జాడ తెలియక కంగారు పడుతున్నాడట. అతని భార్యకు డెలివరీ టైం అని మిమ్మల్ని ఎలాగైనా వెతికి అమెరికా పంపించమంటున్నాడు. మీ మనవడ్ని చూసుకోవడం కష్టంగా ఉందట. ప్రాధేయపడుతున్నాడు పాపం. ఈ విషయం విని మీరేమంటారో తెలియక మళ్లీ ఫోను చేయమన్నాను''

ఆ నిమిషం కొడుకుతో మాట్లాడాలనిపించినా జానకమ్మ మనసును రాయి చేసుకొంది "నన్ను వాడింకా గుర్తుంచుకున్నాడు. చాలా సంతోషం. వాళ్ల అవసరానికి నేను కావల్సి వచ్చాను. అంతా విధి విచిత్రం. మా ఆయన ఆశించినట్లుగా వాడ్ని ఇంజనీరును చేశాను. నా బాధ్యత నేను నిర్వర్తించాను. డబ్బు మోజులో వాడే బాధ్యతలు మరిచాడు. అమ్మంటే వాడి దృష్టిలో అవసరాలు తీర్చే యంత్రమనుకుంటున్నాడు. నువ్వేమో అమ్మంటే అమృతం పంచి ఇచ్చే దేవతనుకుంటున్నావు. అన్నింటినీ మించి నా భర్త చేసిన మేలును ఇప్పటికీ మరువక ఆయన్ని నిత్యం పూజిస్తున్నావు. ఇంతకన్నా భాగ్యం నేనేమి కోరుకోగలను బాబూ'' ఆమె మాటల్లో సంతృప్తిని వ్యక్తపరిచింది.

సతీష్ కళ్లు చెమర్చాయి.

"ఈసారి వాడు ఫోను చేస్తే డబ్బిచ్చి అక్కడే ఓ పనిమనిషిని చూసుకోమను బాబూ. వాడికిప్పుడు డబ్బుకి లోటు లేదు కదా. కాస్త కటువుగానే అంది జానకమ్మ.

"మనశ్శాంతి కోసం కాసేపు మీ నాన్నగారి ఫొటో ముందు గడపాలనుకుంటున్నాను బాబూ...''

అంటూ పూజ గదిలోకి వెళ్తున్న జానకమ్మను ఆప్యాయంగా చూస్తూ "అమ్మా...'' అన్న కమ్మని పిలుపులోని మాధుర్యాన్ని తన స్వరంలో పలికించాడు సతీష్.

★



## అందరితో సై..

'చిత్రం'తో తెలుగు తెరని ఉర్రూతలూగించిన రీమాసేన్ ఇప్పుడు చాలా బిజీగా ఉంది. కొత్త సినిమా 'నీతో వస్తా'తో తెర ముందుకొచ్చింది. 'ఈసినిమా చాలా బాగుంది అంటూ ఫోన్ కాల్స్ వస్తున్నాయి' అని చెబుతున్న రీమా ఆ చిత్ర దర్శకుడు అజయ్‌కుమార్‌ని ఆకాశానికెత్తేస్తుంది. తెలుగులో అందరు దర్శకులతో సినిమాలు చేయాలని ఉందంటున్న రీమా 'వీడే' చిత్రంలో రవితేజ సరసన నటిస్తోంది. ఈ చిత్రం నవంబర్‌లో విడుదలవుతోంది. తమిళంలో కూడా నటిస్తున్న రీమాకి కొంత గ్యాప్ వచ్చినా అవకాశాలు బాగానే వస్తున్నాయి. వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకిసాగితే ఆమెకి తిరుగే ఉండదంటున్నారు.

